

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

మంగళవారం 19 డిసెంబర్ 2023

## 'లై డిటెక్టర్' టెస్ట్‌కి..
# నేను రేడి



- ఎక్కడికైనా రావడానికి సిద్ధంగా ఉన్నా. నా పోలం అమ్మి మరీ డబ్బులిచ్చాను.
- సమస్యను పక్కదారి పట్టించేందుకే రాజకీయ పరమైన ఆరోపణలు చేస్తున్నావ్.
- మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు దళితబంధు బాధితుడు భూమయ్య సవాల్.

సూర్య మేజర్ న్యూస్ టేక్మల్ : లైవ్ డిటెక్టర్ టేస్టుకు సిద్దంగా ఉన్నా...ఎక్కడికైనా వచ్చేందుకు సిద్దంగా ఉన్నా...నా పోలం అమ్మిన డబ్బుల్లో నుంచి రూ.3 లక్షలు ఇచ్చానని, ఈ విషయంలో నేను దెనికైనా సిద్దంగా ఉన్నానని టేక్మాల్ మండలం పల్వంచ గ్రామానికి చెందిన భూమయ్య మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు సవాల్ విసిరారు.

వివరాలు 8లో

### ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్‌లను..
# ప్రభుత్వం ఆదుకోవాలి..!

– బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లెల్ల రమేష్ గౌడ్



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లెల్ల రమేష్ గౌడ్ అన్నారు. సోమవారం నారాయణరావు పేట మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కారణంగా ఆటో డ్రైవర్లకు రోజువారి ఆదాయం పూర్తిగా తగ్గిపోయిందన్నారు. వేల రూపాయల బ్యాంకు అప్పులతో ఆటోలు కొనుగోలు చేసిన నిరుద్యోగ యువత ఉపాధి తగ్గి ఆవేదన చెందుతుందన్నారన్నారు. ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే ఆటో నడిపే కార్మికులకు భరోసా ఇవ్వాలని, లేని పక్షంలో అటో కార్మికులకు అండగా బిజెపి తరుపున పోరాటాలు చేస్తామన్నారు.

## ఏడుపాయల వన దుర్గమాతను దర్శించుకున్న ఎమ్మెల్యే



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ ఏడుపాయల దుర్గా భవాని దేవాలయాన్ని సోమవారం ఆయన దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మోహన్ రెడ్డి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ సమీపంలో అమీన్పూర్ మండలం వడక్పల్లి గ్రామ సర్పంచ్ లలితా మల్లేష్ అధ్వర్యంలో నిర్మించిన నూతన షెడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, కిష్టారెడ్డిపేట సర్పంచ్ కృష్ణ, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.





# గీతంలో క్విజ్, గణిత నమూనా ప్రదర్శన పోటీలు

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని గీతం స్కూల్ ఆఫ్ సెన్స్ లోని గణిత శాస్త్ర విభాగం డిసెంబర్ 21-22 తేదీలలో జిల్లాపరిషత్ పాఠశాల విద్యార్థుల కోసం క్విజ్ పోటీతో పాటు గణిత నమూనా ప్రదర్శన, గీతం విద్యార్థుల కోసం గణిత క్విజ్ పోటీలను నిర్వహించనుంది. ఈ విషయాన్ని గణిత శాస్త్ర విభాగం అసోసియేట ప్రొఫెసర్, ఈ కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనఇ





వెల్లడించారు. విద్యార్థులకు గణిత శాస్త్రంపై మక్కువను పెంపొందించడం, వారి గణిత నెపుణ్యాన్ని ప్రదర్శించడాని= ఒక వేదికను అందించడం ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. ఈ పోటీలలో 8 నుంచి 10వ తరగతి చదువుతున విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా రెండు ఆతిథ్య ఉపన్యాసాలను కూడా ఏర్పాటు చేశామని, రామానుజన్ చరిత్ర, ఆయన సేవల గురించి ఉస్మానియా విశ్వవిద్యాలయ గణిత శాస్త్ర విభాగం పూర్య ఆచార్యుడు ప్రొఫెసర్ కె.సత్యనారాయణ కొన్ని సరదా వాస్తవాల గురించి గీతం సీఎస్ఈ డీన్ ప్రొఫెసర్ సి.విజయశేఖర్ ప్రసంగిస్తారని ఆయన పేర్కొన్నారు.ఆసక్తి గలవారు ఈ పోటీ కోసం తమ పేర్లను ఈనెల 20వ తేదీలోగా నమోదు చేసుకోవాలని, విజేతలను నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రాలను అందజేస్తామని డాక్టర్ మల్లికార్జున్ తెలియజేశారు. ఇతర వివరాల కోసం కార్యక్రమ నిర్వాహకుడి (98493 17334)ని సంప్రదించాలని సూచించారు.గీతము సందర్శించిన ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ విద్యార్థులుసికింద్రాబాద్ లోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ విద్యార్థినులు సోమవారం గీతం డీమ్డ విశ్వవిద్యాలయం, హెదరాబాద్ ప్రాంగణాన్ని సందర్శించారు. దాదాపు 230 మంది కంప్యూటర్ సెన్స్, ఈసీఈ, ట్రిపుల్ ఈ, సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమోతో పాటు హోమ్ సెన్స్ విద్యార్థులు, తమ అధ్యాపకులతో కలిసి వచ్చారు.గీతం నిర్వహిస్తున్న కార్యాచరణ-ఆధారిత అభ్యాసం ప్రత్యక్ష అనుభవాన్ని విద్యార్థులకు అందించడం ఈ సందర్శన ప్రాథమిక లక్ష్యం. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సెన్స్కు చెందిన అధ్యాపకులు వారితో ముఖాముఖి నిర్వహించడంతో పాటు ఆయా విభాగాల ల్యాబొరేటరీలు, గ్రంథాలయం, ఇతర మౌలిక సదుపాయాలను చూపారు సామాజిక బాధ్యతలో భాగంగా ఇంటర్మీడియెట్, పాలిటెక్నిక్ విద్యార్థులు, వారి అధ్యాపకుల కోసం వర్క్షాప్లు అధ్యాపక వికాస కార్యక్రమాలను గీతం నిర్వహిస్తోంది. దానిలో భాగంగా ఈ పర్యటనలను ఏర్పాటు చేస్తున్నారు.

# మహిళలకు ఉచిత బస్సు రవాణా రద్దు చేయాలి



కొండపాక మేజర్ న్యూస్ : మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో తాము తీవ్రంగా నష్ట పోతున్నామని కొండపాక మండలం దుద్దెడ గ్రామ ఆటో డ్రైవర్లు సోమవారం ర్యాలీ చేపట్టారు. మెయిన్ రోడ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు ఎక్కువగా ఆటో ఎక్కుతారని, ఉచిత బస్సు కల్పించడంతో బస్సులను ఆశ్రయించడంతో రోజుకు రూ. రెండు వందలు కూడా రావట్లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మహాలక్ష్మి స్కీంకు మేము వ్యతిరేకం కాదు కానీ ఈ స్కీమ్తో నష్టపోయిన ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం వెంటనే న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆటో డ్రైవర్కు నెలకు రూ.15 వేల జీవన భృతి కల్పించాలన్నారు. ఆటో డ్రైవర్ల పిల్లల చదువులకు ఉచిత విద్యా విధానం అమల్లోకి తీసుకురావాలన్నారు. ఆటో డ్రైవర్లకు ఇంటి స్థలం నిర్మాణం కోసం అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరించాలని మా ప్రధాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుద్దెడ ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు ఆరేళ్ల నర్సింలు, ఉపాధ్యక్షులు ఆరెపల్లి అంజి, కోశాధికారి కాటపాక లింగం, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# తాటిపల్లి హైస్కూల్ను తనిఖీ చేసిన డిఇఓ

మునిపల్లి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తాటిపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను సోమవారం నాడు సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ క్లాస్ ఎలా చెప్తున్నారు.. ఉపాధ్యాయులు టైం కు వస్తున్నారా అంటూ పదో తరగతి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదంటూ తన దృష్టికి వచ్చిందని, టైం కు రాకుంటే చర్యలు తప్పవని దుమ్మా కొట్టే టీచర్లను హెచ్చరించారు. ఆయన వెంట ఎంఈఓ దశరథ్, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

-జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదును స్వీకరించారు.సోమవారం ధరణి కి సంబంధించిన సమస్యలపై, మున్సిపల్ పరిధిలో అనుమతులు, ఇతర ధ్రువపత్రాల జారి, ఉపాధి, ఉద్యోగం వంటి అంశాలపై ఫిర్యాదులు, దళిత బందు,బీసీ బందు డబుల్ బెడ్ రూం, పెన్షన్ లు మొత్తం 87 పిర్యాదులు వచ్చాయన్నారు.ఈ సందర్భానీగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నేటి ఫిర్యాదులలో ఎక్కువ ఫిర్యాదులు భూములకు సంబంధించి, ఉద్యోగం, ఉపాధి తదితర ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయన్నారు వాటిని, త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మ శ్రీ, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డిపిఓ సాయి బాబా,ట్ఛనీ రాధా కిషన్ డి డబ్ల్యు ఓ,జూ బ్రహ్మజీ డి ఐ ఈ ఓ, సత్యనారాయణ,సిబ్బంది పాల్గొన్నారు.



# చిత్తశుద్ధిని ప్రశ్నించే అర్హత బీఆర్ఎస్కు లేదు



బెజ్జంకి,సూర్యన్యూస్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 10 రోజులైనా కాకముందే చిల్లర రాజకీయాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకుల తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారని మానకొండూర్ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు శానగొండ శ్రవణ్ విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని ప్రశ్నించే అర్హత బీఆర్ఎస్ పార్టీకి ఉందా అనేది బీఆర్ఎస్ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు.పదేండ్లుపాలించి పసిగుడ్డు ప్రభుత్వం అంటూ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి,ప్రజలను మభ్యపెడుతూ మోసపూరిత పాలన సాగించి.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రోజు నుంచే పాలన సమీక్షలు చేస్తూ బీఆర్ఎస్ తీసుకున్న తప్పుడు నిర్ణయాలను కప్పిపుచ్చుకునే యత్నంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారన్నారు.ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లో రెండు హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలిచ్చిన ప్రతిపక్ష హోదా తీర్పును చిత్తశుద్ధితో నిర్వర్తించాలని శానగొండ శ్రవణ్ సూచించారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పులిమామిడి రాజు

సదాశివపేట మేజర్ న్యూస్ : సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలోని షోలాపురం నర్సింలు -మమత గార్ల ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ సత్యనారాయణస్వామికి పూజలు నిర్వహించి తదనంతరం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర నాయకులు సంగారెడ్డి నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పులిమామిడిరాజన్న గారు వారితో పాటు పీఎంర్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పించుకు తిరుగుతున్న ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :సునాయాసంగా డబ్బు సంపాదనకు అలవాటు పడి, ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న వ్యక్తిని అబిడ్స్ పోలీసులు

## 9 ద్విచక్ర వాహనాలు స్వాధీనం..

అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుండి వివిధ పోలీస్ స్టేషన్ పరిధులలో దొంగిలించిన 9 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం అబిడ్స్ ఏసిపి ఏ చంద్రశేఖర్, ఇన్ స్పెక్టర్ నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం.. టోలిచౌకి ప్రాంతానికి చెందిన షేక్ వాజిద్ కుమారుడు షేక్ జునైది(20) విద్యార్థి. సునాయాసంగా డబ్బు సంపాదించాలని ద్విచక్ర వాహనాలను దొంగ తనాలు చేసి అవసరమైన వారికి అమ్మి డబ్బు పొందుతున్నాడు. ఇలా హైదరాబాద్, సైబరాబాద్ పరిధిలో బేగం బజార్, అబిడ్స్ రోడ్, చార్మినార్, హబీబ్ నగర్, ఫిల్మ్ నగర్, అత్తాపూర్, నార్సింగి పోలీస్ స్టేషన్.పరిధులలో దొంగతనాలు చేశారు. సోమవారం అబిడ్స్ రోడ్ పోలీసులు బోగ్గులకుంట చౌరస్తాలో వాహనాల తనిఖీలు చేస్తున్న పోలీసులు అనుమానం స్పదంగా జునైద్ ఆక్టివా(ఎపి 12 ఎల్ 7817) ద్విచక్ర వాహనం అపి తనిఖీ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో అదువులోకి తీసుకుని విచారించారు. వివిధ పోలీస్ స్టేషన్ లలో దొంగతనాలకు పాల్పడిన 9 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అతడి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ స్పెక్టర్ నరసింహారాజు, ఎస్ఐలు సుధాకర్, గౌరేందర్ గౌడ్, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

కొండాపూర్,మేజర్ న్యూస్ : అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.సోమవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్దిక్ నగర్, రాఘవేంద్ర కాలనీలలో జరిగిన క్రిస్టమస్ వేడుకల సందర్భంగా జరిగిన సెమి క్రిస్టమస్ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని క్రిస్టమస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ సంబరాలను ఘనంగా నిర్వహించుకోవలని,ప్రతి ఒక్కరు సంతోషంగా పండుగను జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి, గణపతి ,బస్వరాజు పాస్టర్లు టి ఆర్ రాజు, జర్మయ్య మరియు క్రిస్టియన్ సోదరి సోదరమణులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రజల ఆర్జీలను త్వరగా పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన ఆర్జీలను త్వరగా పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని.నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిందని,వారు ప్రవేశపెట్టిన పథకాల అమలుకు అధికారులందరు కృషి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలనుంచి నేరుగా ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూజిల్లా అధికారులు తమకు సంబంధించి వర్చిన ఆర్జీలపై సమీక్షా సమావేశం నిర్వహించి, ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఆయన అధికారులను కోరారు. ఆరోగ్య,విద్యా,దేవాదాయ, శాఖల్లో అపరిష్కృతంగా ఉన్న ఆర్జీలను త్వరగా పరిష్కరించాలని,ప్రజాప్రతినిధులద్వారా వచ్చిన ఆర్జీలకు ఏలాంటి జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం 59 ఆర్జీలురాగా,వాటిలో గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 14,ఇతర శాఖలకు సంబంధించి 45 ఆర్జీలు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వెంకటాచారి,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో సూర్యప్రకాష్‌తోపాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కొత్త ప్రభుత్వంపై సూపర్ మాక్స్ కార్మికుల కోటి ఆశలు

జీడిమెట్ల మేజర్ న్యూస్ : సూపర్ మాక్స్ కార్మికులు కొత్త ప్రభుత్వంపై కోటి అశలు పెట్టు కున్నారు. తమ సమస్యలను పరిష్కరించి, జీవనోపాధి కల్పిస్తారని కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు. సూపర్ మాక్స్ నుంచి రావలసిన బకాయిల్ని ఇప్పించి, తమన ఆదుకోవాలని కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సూపర్ మాక్స్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ (హైదరాబాద్) లోని ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఇండస్ట్రియల్ ఏరియా (జీడిమెట్ల)లో ఉన్న ఈ కంపెనీ రోజుకు ఒక కోటి వరకు బ్లేడు ఉత్పత్తులను తయారు చేస్తుంది. ప్రపంచంలోని 139 దేశాలకు ఎగుమతి చేసే ఇంటర్నేషనల్ కంపెనీలో పనిచేస్తున్న 1000 మంది కార్మికులకు యాజమాన్యం గత 19 నెలల నుండి జీతాలు ఇతర బకాయిలు చెల్లించడంలేదు. మరణించిన, రిటైర్ అయిన, రిజైన్ చేసిన వారికి సెటిల్ మెంట్ చేయకుండా మొత్తం 120 కోట్ల రూపాయలు వరకూ పెండింగ్ లో



పెట్టింది. కార్మిక చట్టాలను గౌరవించకుండా ఎలాంటి నోటీసు లేకుండా 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కార్మికులను నిర్దాక్షిణ్యంగా అక్రమంగా కంపెనీ మూసివేసారు. ఈ కంపెనీపై ఆధారపడ్డ కార్మికులు లోన్స్ కట్టలేక, పిల్లలను చదివించుకోలేక, ఇంటి అద్దెలు కట్టుకోలేక అప్పుల బాధలతో అనారోగ్యాలతో పిల్లల అర్ధాకలని తీర్చలేక మనోవేదనకి గురై 20 మంది కార్మికులు చనిపో యినారు. ఈ వయసులో పూలమ్మిన చోటే కట్టెల అమ్మిన విధముగా పిల్లల కళ్ళల్లో కన్నీళ్లు చూడలేక చిన్న చిన్న ఉద్యోగాలు చేయలేక కూలి పనులు, సెక్యూరిటీ గార్డ్స్ గా, ఫుడ్ డెలివరీ బాయ్స్ గా పని చేస్తూ చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ విషయమై గతంలో ప్రభుత్వ అధికారులకు, నాయకులకు, మంత్రులకు మా గోడును విన్నవించుకున్నా కూడా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఇకనైనా ఈ నూతన ప్రభుత్వం మా సమస్యను పరిష్కరించి, కంపెనీని ఓపెన్ చేసి కార్మికులకు తగిన న్యాయం చేయవలసిందిగా కోరుతూ దయాకర్, బి. యచ్. ఎన్. రాజలు సోమవారం దీక్షలో కూర్చున్నారు.

# ఎంఏయుడి, హెచ్ఎండిఏ బాధ్యతలు చేపట్టిన దానకిశోర్

▸▸ సోమవారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరణ

▸▸ సచివాలయంలో దానకిశోర్‌ను కలిసిన సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు



హైదరాబాద్ మేజర్ (న్యూస్ సిటీ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణ అభివృాఎద్ధి శాఖ(ఎంఏయుడి) ప్రిన్సిపల్ సెక్రెటరీగా ఎం.దానకిశోర్ సోమవారం ఉదయం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) మెట్రోపాలిటన్ కమిషనర్ గా కూడ ఆయన బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎంఏయుడి అధికారులు, సిబ్బంది, హెచ్ఎండిఏ ఉన్నతాధికారులు, జిహెచ్ఎంసి ఉన్నతాధికారులతో పాటు పలువురు ఆయన్ను కలుసుకొని పుష్పగుచ్చాలు, మొక్కలు(ప్లాంట్స్) ఇచ్చి అభినందించారు.

# క్రీడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలి : శంభీపూర్ కృష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : క్రీడాల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని, క్రీడలు మానసిక ఉల్లాసనికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని కౌన్సిలర్ శంభీపూర్ కృాఎష్ణ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండి మైసమ్మలో నూతనంగా ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ ట్రైనింగ్ సెంటర్ ను నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ కృాఎష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహేందర్ యాదవ్, నాయకులు శామీర్పేట్ హన్మంత రావు, విష్ణు వర్ధన్ రెడ్డి, ఎంబరి ఆంజనేయులు, మల్లేష్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# శిథిలావస్థకు చేరుకున్న కమర్షియల్ వ్యాపార సముదాయాలు





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం పరిధిలోని ఐడిఏ బస్తీలో కమర్షియల్ వ్యాపార కేంద్రాలు శిథిలావస్థకు చేరుకున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం అకస్మాత్తుగా స్లాబు పెచ్చులు ఊడిపడడంతో పెను ప్రమాదం తప్పింది. గత 25 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ వ్యాపార సముదాయాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని స్థానికులు వాపోతున్నారు. అదేవిధంగా పారిశ్రామికవాడలో గల పోలీస్ స్టేషన్ భవనం శిథిలావస్థకు చేరుకుంది. నూతన భవనం కోసం మోడల్ స్కూల్ సమీపంలో కేటాయించిన స్థలంలో వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు. పురపాలక సంఘంలో శిథిలావస్థకు చేరిన భవనాలు, వ్యాపార సముదాయాలను గుర్తించి వెంటనే తొలగించాలని ఇది వరకే ఫిర్యాదులు చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. కానీ ఇంతవరకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. ప్రాణ నష్టం జరగకముందే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. పరిశ్రమల సమీపంలో వాణిజ్య సముదాయాలు ఉండడంతో పూర్తిగా శిథిలావస్థకు చేరుతున్నాయని ఇప్పటికైనా తగువిధంగా చర్యలు తీసుకోవాలని పారిశ్రామిక వాడ ప్రజలు బొల్లారం పురపాలక సంఘం అధికారులను కోరుతున్నారు.

# జిల్లా యువజనోత్సవాల పోస్టర్ విడుదల.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఈనెల 22న నిర్వహించే జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా అధికారులతో కలిసి పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం నిర్వహించే ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి యువతి యువకులు , కళాశాలల విద్యార్థులు పాల్గొనాలని సూచించారు.ఆధునిక యుగంలో మరుగున పడుతున్న సంప్రదాయాలను వెలికితీయాలనే ఉద్దేశం తోపాటు, యువతలో దాగి ఉన్న కలలను బయటకి తీసేందుకే ,ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.తప్పక అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి నాగరాజు, డి ఆర్ డి ఓ , శ్రీనివాస్, డిపిఓ సాయి బాబా డిఇఓ రాధా కిషన్. డి డబ్ల్యు ఓ బ్రహ్మాజీ డి ఐ ఈ ఓ సత్యనారాయణ లు పాల్గొన్నారు.

# వికలాంగురాలుకి వీల్ చైర్ అందజేసిన జెసి వేంకటేశ్వర్లు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; వెల్దుర్తి మండలం లోని కుకునూర్ గ్రామానికి చెందిన పోతుల మల్లేష్ కూతురు పోతుల తేజశ్రీ కి అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు వీల్ చైర్ ను అందించారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో పోతుల తేజశ్రీ తో పాటు తన తండ్రి పోతుల మల్లేష్ ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ,జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు కు విన్నవించుకున్నారు.శ్రీజ నడవలేని పరిస్థితిలో ఉందని ,ఆమెకు 90శాతం వైకల్యం ఉందని , పేదరికం లో ఉన్నామని,సహాయం చేయమని లిఖిత పూర్వకంగా ధరఖస్తును అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు కు, తండ్రితో కలసి శ్రీజ అందించారు.పూర్తి గా నడవలేని స్థితిలో ఉన్న శ్రీజను చూసి చలించిన అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరిత గతిన వీల్ చైర్ అందించారు. ఈ కార్యక్రమం లో డిఆర్ఓ పద్మాశ్రీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు కూల్చివేత

## అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

## ఆర్ఐ జయప్రకాష్ నారాయణ



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం పరిధిలోని కాజిపల్లి గ్రామంలో 181సర్వే నెంబర్ ప్రభుత్వ స్థలంలో కొందరు వ్యక్తులు చేపట్టిన అక్రమ నిర్మాణాలు తహసిల్దార్ రవికుమార్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు సోమవారం కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.కొంతమంది భూ కబ్జాదారులు గతంలో ఇదేవిధంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అమ్ముకున్న వ్యవహారం రెవెన్యూ అధికారులు తెలిసి హెచ్చరించారు.అయినా సదరు వ్యక్తి అధికారుల సూచనలు లెక్కచేయకుండా మరల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడంతోపాటు రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి అధికారుల నిఘా లోపం వల్లనే అక్రమ నిర్మాణాలు వేలుస్తున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రెవెన్యూ అధికారి ఆర్ ఐ జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు కూల్చివేసామని, కాజిపల్లి 180 సర్వే నంబర్లో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు ఎవరు ప్రయత్నించినా ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.అదేవిధంగా కాజిపల్లి సర్వేనెంబర్ 180లో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి ప్రభుత్వ స్థలాలను, ఆక్రమించి నిర్మిస్తున్న కెనాల్ పనులను ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి రెవెన్యూ ఇన్స్పెక్టర్ పరిశీలించారు. ఫిర్యాదుల మేరకు చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈఈ, ఏఈఈ దిలీప్, సర్వేయర్ రామభద్రం, స్థానికులు పాల్గొన్నారు.



# పెద్ద శంకరంపేట లోని సమస్యలను పరిష్కరించాలని

## స్థానిక ఎమ్మెల్యేకు పేట సర్పంచ్ వినతి



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాలను పెద్ద శంకరంపేటకు బదిలీ చేయాలని.. పేదలకు ఇండ్ల స్థలాలు పట్టాలు ఇవ్వడంతో పాటు గృహాలు మంజూరు చేయాలని.. పెద్ద శంకరంపేటలో మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి పెద్ద శంకరంపేట సర్పంచ్ అలుగుల సత్యనారాయణ సోమవారం వినతి పత్రం సమర్పించారు.. పెద్ద శంకరంపేట మండలానికి మంజూరైన మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాల పేటలో స్థలం లేకపోవడం వలన నారాయణఖేడ్లో నిర్వహిస్తున్నారని వివరించారు.. ఈ పాఠశాలను పెద్ద శంకరంపేటకు బదిలీ చేయగలరని.. అదేవిధంగా ఇండ్ల స్థలాలు లేని వారి నిరుపేదలు దాదాపు సుమారు 500 మందికి ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి గృహాలు మంజూరు చేయాలని సర్పంచ్ అలుగుల సత్యనారాయణ నారాయణ నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి కోరారు.. పెద్ద శంకరంపేటలో మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల మంజూరు చేయగలరని ఎమ్మెల్యే కు విన్నవించారు.. పెద్ద శంకరంపేట పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కోరారు...

# మున్సిపాలిటీలో టాక్స్ కలెక్షన్

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ అధికారులు,సిబ్బంది సోమవారం పలు వార్డులలో పర్యటించి టాక్స్ కలెక్షన్ చేపట్టారు.డిజిటల్ చెల్లింపుల ద్వారా గాని నగదు రూపంలో కానీ సకాలంలో టాక్సు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి ప్రజలకు సూచించారు.ముందస్తు పన్నుల చెల్లింపు ద్వారా మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీధర్, బిల్ కలెక్టర్లు రఘురాంరెడ్డి, ప్రదీప్,అలీ, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## – ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ




సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్:మండల స్థాయి అధికారులు గ్రామాలకు వచ్చినప్పుడు ప్రజా ప్రతినిధులు ప్రతినిధులతో సమన్వయం చేసుకొని అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ బాలకృష్ణ అన్నారు. నారాయణరావుపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సమావేశం భవనంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి ఒగ్గు బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశం ప్రారంభంలోనే వైద్య, విద్య, రెవిన్యూ, విద్యుత్, వ్యవసాయ శాఖలపై సభలో చర్చించారు. అధికారుల పనితీరు సరిగా లేదని మండల ప్రజా ప్రతినిధులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని, గ్రామాల మధ్య పోటీతత్వంతో పనిచేసి నియోజకవర్గంలోనే అభివృద్ధిలో నారాయణరావుపేట మండలాన్ని ముందు ఉంచామన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పోటీ తత్వంతో పని చేయాలని తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల సర్పంచ్ లు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల సర్పంచి పదవీకాలంలో ఎన్నో ఒడుదుడుకులు వచ్చినప్పటికీ ప్రజలకు సేవలు అందించడంలో కలిసెట్టుగా పనిచేయడం జరిగిందని, అక్కడక్కడ చిన్నచిన్న పొరపాట్లు జరిగి ఉంటే సర్దుకపోవాలని అన్నారు. పదవి కాల సమయంలో సహకరించిన ఆయా శాఖల అధికారులకు, తోటి ప్రజాప్రతినిధులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లక్ష్మీ రాఘవరెడ్డి ఎంపీడీవో మురళీధర్ శర్మ, ఎమ్మార్వో లక్ష్మారెడ్డి ఎంపీపీ ఉపాధ్యక్షుడు సంతోష్ కుమార్, సర్పంచ్ ఆంజనేయులు, ఆయా శాఖల అధికారులు సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డి సంఘం అధ్యక్షునిగా బాల్ రెడ్డి



కొండపాక మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బందారం గ్రామంలో రెడ్డి సంఘం అధ్యక్షుడిగా పాలడుగు బాల్రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సోమవారం గ్రామంలోని రెడ్డి కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటుచేసిన రెడ్డి సంఘ సభ్యులందరికీ కలిసి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా నిమ్మ దుర్గారెడ్డి ఉపాధ్యక్షులుగా కామ్రేడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా నిమ్మ మైపాల్ రెడ్డి కోశాధికారిగా పాలడుగు సురేందర్ రెడ్డి కార్యదర్శిగా నర్ర పరమేశ్వర్ రెడ్డి సలహాదారుల నర్రా నరసింహారెడ్డి కామ్రేడ్ నరసింహారెడ్డి కార్యవర్గ సభ్యులుగా గజ్వేల్ కరుణాకర్ రెడ్డి నర్ర తిరుమల్ రెడ్డి లను రెడ్డి సంఘ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు రెడ్డి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అధ్యక్షులు బాల్రెడ్డి తెలిపారు.

# సృజన టెక్ ఫెస్ట్ ను వినియోగించుకోవాలి

## మహిళ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె,ఎస్ లత

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఈ నెల 21 న జిల్లా స్థాయి లో జరిగే సృజన టెక్ ఫెస్ట్ ను సివిల్ ఇంజినీరింగ్ బ్రాంచ్ విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు.సృజన టెక్ ఫెస్ట్ అనేది సివిల్ ఇంజినీరింగ్ బ్రాంచ్, డిప్లొమా ఎడ్యుకేషన్ విద్యార్థుల్లో మంచి సృజనాత్మక ఆలోచనలను,నూతన పరిశోధనలు ,నూతన ఆవిష్కరణలు కోసం ఉపయోగపడుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ నెల 21 ఉదయం 10 గంటలకు మెదక్ ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసే సృజన టెక్ ఫెస్ట్ ను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా లో ఉన్న పాలిటెక్నిక్ కళాశాల నుంచి సివిల్ ఇంజినీరింగ్ బ్రాంచ్ విద్యార్థులు పాల్గొని వారి అలోచల,సృజనాత్మకత , నైపణ్యాభివృద్ధి మెరుగు పరుచు కోవలని ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజావాణికి 108 దరఖాస్తులు

- ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలి
- అధికారులు నిర్ణీత సమయంలోగా ప్రజావాణికి హాజరు కావాలి
- శాఖపరమైన కార్యక్రమాలపై దృష్టి సారించాలి.
- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలని, అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి నిర్ణీత సమయం లోగా హాజరుకావాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులకు ఆదేశించారు.సోమవారం కల్లెక్టరేట్ గ్రీవెన్స్ హాల్ లో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ,ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. దరఖాస్తుదారుకు వెంటనే రిప్లై ఇవ్వాలన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు నిర్ణిత సమయంలోగా రాకుండా, లేటుగా రావడం పై అసహనం వ్యక్తం చేశారు.ప్రజావాణి కార్యక్రమంలో ( 108 ) దరఖాస్తులు వచ్చాయని,అందులో 83 రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, ఇతర శాఖలకు సంబంధించి 25 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు.ఎన్నికలు పూర్తయినందున, ఇక శాఖాపరమైన కార్యక్రమాలపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.క్రిస్మస్ పండగ సందర్భంగా జిల్లాలో క్రైస్తవులకు విందు భోజనాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అట్టి విషయమై మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో క్రైస్తవ కమిటీలు, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని కోరారు. మండల ప్రత్యేక అధికారులు తమతమ మండలాల్లో క్షేత్ర పరిధిలో తిరిగి, పూర్తిస్థాయిలో ఫీడ్ బ్యాక్ ఇవ్వాలన్నారు. తప్పనిసరిగా వసతి గృహాలను సందర్శించాలని, అన్ని సంక్షేమ వసతి గృహాలలో పిల్లలకు అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయా, భోజనం సక్రమంగా అందుతుందా అన్న విషయాలను పరిశీలించాలని తెలిపారు.వసతి గృహాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా కనె క్షన్స్ లేనట్లయితే సంబంధిత డి ఈ, ఏఈలకు వెంటనే నివేదిక నివ్వాలన్నారు.అన్ని గ్రామాలలో,వసతి గృహాలలో మిషన్ భగీరథ నీటి సరఫరా సవ్యంగా జరగేలా చూడాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు.అన్ని శాఖల అధికారులు తమ తమ శాఖకు సంబంధించిన లక్ష్యాలు, పురోగతికి సంబంధించిన వివరాలను అప్డేట్ చేయాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్ఓ నగేష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు ఉచిత బస్సు రవాణా రద్దు చేయాలి

## ఆటో కార్మికుల నిరసన ర్యాలీ




కొండపాక మేజర్ న్యూస్ : మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో తాము తీవ్రంగా నష్ట పోతున్నామని కొండపాక మండలం దుద్దెడ గ్రామ ఆటో డ్రైవర్లు సోమవారం ర్యాలీ చేపట్టారు. మెయిన్ రోడ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు ఎక్కువగా ఆటో ఎక్కుతారని, ఉచిత బస్సు కల్పించడంతో బస్సులను ఆశ్రయించడంతో రోజుకు రూ. రెండు వందలు కూడా రావట్లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మహాలక్ష్మి స్కీంకు మేము వ్యతిరేకం కాదు కానీ ఈ స్కీమ్తో నష్టపోయిన ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం వెంటనే న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆటో డ్రైవర్కు నెలకు రూ.15 వేల జీవన భృతి కల్పించాలన్నారు. ఆటో డ్రైవర్ల పిల్లల చదువులకు ఉచిత విద్యా విధానం అమల్లోకి తీసుకురావాలన్నారు. ఆటో డ్రైవర్లకు ఇంటి స్థలం నిర్మాణం కోసం అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరించాలని మా ప్రధాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుద్దెడ ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు ఆరేళ్ల నర్సింలు, ఉపాధ్యక్షులు ఆరెపల్లి అంజి, కోశాధికారి కాటపాక లింగం, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో ఘనంగా బ్రహ్మం టాలెంట్ హైస్కూల్ 22వ వార్షికోత్సవ వేడుకలు










హైదరాబాద్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్‌లోని బ్రహ్మం టాలెంట్ హైస్కూల్ 22 వార్షికోత్సవం సందర్భంగా వేడుకలను సోమవారం రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ హరీష్, ప్రిన్సిపాల్ లిల్లీ ఎలిజెబెత్‌లు కార్యక్రమాన్ని ప్రారంభించగా స్కూల్ విద్యార్ధులు స్వాగతం డ్యాన్స్‌తో వేడుకలను ప్రారంభించారు. నర్సరీ విద్యార్ధులు మంకీ డ్యాన్స్‌తో ప్రేక్షకులను అల రించారు. 90లోని వాణిజ్య ప్రకటనలకు అనుగుణంగా విద్యార్ధులు డ్యాన్స్‌లతో ప్రేక్షకులకు అర్థం అయ్యే రీతిలో నృత్యం చేశారు. అనంతరం కరాటే, కుంగ్‌ఫూ, యోగా, ఫార్మర్ డ్యాన్స్, తమిళ ఫోక్ డ్యాన్స్, హర్రర్, కెజిఎఫ్ డ్యాన్స్‌లతో ప్రేక్షకులను అలరించారు. చంద్రయాన్ విజయ వంతం అంశంపై రాకెట్ ప్రయోగం విజయవంతం అయిన రీతిని కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. చివరిలో ఫ్యాషన్ షోతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. ప్రిన్సిపాల్ లిల్లీ ఎలిజెబెత్ మాట్లాడుతూ స్కూల్ నిర్వహణకు తమ ఉపాధ్యాయులే ఆయువుపట్టు అని, వారి కృషి సహాయ సహకారాలతోనే నిర్వహణ సజావుగా సాగుతోందని, వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలుపుతూ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించిల విజయవంతం చేసినందులకువిద్యార్ధుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వివిధ అంశాలలో ఉత్తీర్ణత సాధించిన స్కూల్ విద్యార్థినీ, విద్యార్ధులకు డైరెక్టర్ లు, వైస్ ప్రిన్సిపాల్ అనిల్, ప్రిన్సిపాల్ చేతులమీదుగా మెమెంటోలు అందజేసి అభినందించారు. ఈకార్యక్రమం నిర్వహణలో భాగంగా పాలు పంచుకున్న స్కూల్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చివరిగా జనగణమన జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ముగించారు.




# మీ అందరి సమిష్టి కృషి వల్లే బిఆర్ఎస్ పార్టీకి అఖండ విజయం సాధ్యమైంది

**-కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేదు, ఇతర పార్టీలకు స్థానం లేదని రుజువు చేశారు -కృతజ్ఞతా సభలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద**









దుందిగల్ మేజర్ న్యూస్ : మీ అందరి సమిష్టి కృాఎషి వల్లే బిఆర్ఎస్ పార్టీకి అఖండ విజయం సాధ్యమైందని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేదు, ఇతర పార్టీలకు స్థానం లేదని రుజువు చేశారని కృాఎతజ్ఞతా సభలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లి లోని మేకల వెంకటేశం గార్డెన్స్ నందు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆధ్వర్యంలో కృాఎతజ్ఞతా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అభినందించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ముమ్మర ప్రచారం, సమిష్టి కృాఎషితో ఇటీవల జరిగిన ఎన్నికల్లో 85,576 ఓట్ల మెజారిటీతో చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారని అన్నారు. నా రాజకీయ ప్రస్థానంలో ఇంతటి అపూర్వ విజయాన్ని కట్టబెట్టినందుకు ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త, అభిమానులు, శ్రేయోభిలాషులకు కృాఎతజ్ఞతలు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసానని అన్నారు. ఇది నా ఒక్కడి గెలుపు కాదని, మనందరి సమిష్టి విజయమని అన్నారు. మీరంతా వివేకానంద మా ఇంటి వ్యక్తి అనుకోని ఓటు వేసి, ఇతరులతో కూడా ఓటు వేసేలా వారిని ప్రోత్సహించారు కనుకే నా జీవితంలో మరిచిపోలేని విధంగా రాష్ట్రం మొత్తం కుత్బుల్లాపూర్ గురించి చర్చిస్తూ మన అభివృాఎద్ధి గురించి మాట్లాడుకునేలా చేశారన్నారు. కుత్బుల్లాపూర్ నియోజవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేదని ఇతర పార్టీలకు స్థానం లేదని రుజువు చేశారన్నారు. ఇంతలా నా వెంట ఉండి నా గెలుపుకు కృాఎషి చేసిన నాయకులు, కార్యకర్తల మేలు మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, దుందిగల్ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, వివిధ కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దేవిరెడ్డికి వైదేహినగర్ నార్త్ వెల్ఫేర్ అసోసియేషన్ శుభాకాంక్షలు

# బహుమతి ప్రదానం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేష్ అధ్యక్షుడు పోగుల రాంబాబు ఆధ్వర్యంలో కాలనీ సభ్యులు నార్త్ కాలనీ వాసులు, సౌత్ కాలనీ వాసులు ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల అభివృద్ధి కి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించే ఎమ్మెల్యే దేవిరెడ్డి నేతృత్వంలో ఎల్బీనగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఈ సందర్భంగా కాలనీ అద్యక్షుడు పోగుల రాంబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేందర్‌రెడ్డి, వేణుగోపాల్, నాగరాజు, రామ్మోహన్, ప్రసాద్ మూర్తి, సుధాకర్, పూర్ణచంద్రరావు, సాంబశివరావు, పేర్రాజు విద్యాశంకర్, రమణమూర్తి, రోశయ్య, రామక్రిష్ణ, రామిరెడ్డి, రాజేశ్వర్,పద్మ, రంగప్రసాద్, పిఎస్.ఆర్.మూర్తి, వెంకటరామిరెడ్డి, సాయి శ్రీనివాస్, అమ్రోస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను

## కల్సి శుభాకాంక్షలు తెలిపిన ఎస్. ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃటి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్)జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్‌తోకల్సి బి.సి.సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా ఆయనను మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాకప్పి ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్. ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ రవాణా శాఖలో ఉద్యోగులు ఏదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తగిన చొరవ తీసుకోవాలని ఆయన రాష్ట్ర మంత్రికి విన్నవించారు. ఈ సందర్బంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున,అన్ని సమస్యలపై సమావేశాల తర్వాత కూలంకుషంగా చర్చించి, ఉద్యోగులకు తగిన న్యాయం చేసి,వారి సమస్యలను పరిష్కరిస్తానని తగిన హామీ ఇచ్చినట్లు ముజీబ్‌హుస్సేనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు శంకర్,రవాణా శాఖ యూనిట్ అధ్యక్షుడు అరుణేందర్ ప్రసాద్,కార్యదర్శి పవన్‌కుమార్, కోశాధికాఇరి ఉదయ్‌రాజ్,ఉపాధ్యక్షులు మహ్మద్ పర్వేజ్,సంయుక్త కార్యదర్శి శ్రీలత,కార్య నిర్వాహణ కార్యదర్శి నవీన్‌కుమార్,వాసిఫ్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# కామర్స్ గెస్ట్ లెక్చరర్‌కై దరఖాస్తు...

## డిగ్రీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాధిక

బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 18); బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ గెస్ట్ లెక్చరర్ దరఖాస్తు చేసుకోవడానికి ప్రకటన విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రాధిక తెలిపారు. సోమవారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్, వారి అనుమతి మేరకు కామర్స్ డిపార్ట్మెంట్లో ఒక పోస్టు గెస్ట్ లెక్చరర్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో 55% మార్కులు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50% మార్కులు అర్హత నెట్టు సెట్ పీహెచ్డీ అర్హతలు గలవారికి ప్రథమ ప్రాధాన్యం కల్పించబడుననీ అన్నారు.

# ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించండి

## డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డికి విన్నవించుకున లాలాపేట ఆసుపత్రి వైద్య సిబ్బంది, డాక్టరు



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి ):తుకారం గేట్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) లాలపెట్, ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ రోజు హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ (HDS) ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో వైద్య సిబ్బంది కి ఆస్పత్రిలో కనీస మౌలిక సదుపాయాలు లేవని డ్రెస్సింగ్ రూమ్, మంచినీరు, బోర్ వాటర్, వివిధ రోగాల బారిన పడిన రోగులకు కూడా బాత్రూం లేవని డిప్యూటీ మేయర్ కు తమా సమస్యలను విన్నవించుకున్నారు. స్పందించిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు, రాష్ట్రం లో చలి తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, రోగాల బారిన పడకుండా కాపాడుకోవాలని సూచించారు, ఆసుపత్రికి వచ్చే పిల్లలకు తక్షణ వైద్యం అందించి తగిన జాగ్రత్తలు సూచనలను వారికి అందజేయాలని తెలిపారు. ఈ యొక్క సదస్సులో సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ (SPHO) డాక్టర్ జయశ్రీ , మెడికల్ ఆఫీసం(MO) డాక్టర్ సౌశీల్య రాణి , హాస్పిటల్ సిబందులు, స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు నూతన మంత్రివర్గంలో సరైన ప్రాధాన్యత లభించలేదు

## ఎమ్మార్పీఎస్ , ఎంపీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బి. ఎన్. రమేష్ కుమార్ మాదిగ వెల్లడి



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రివర్గములో మాదిగలకు జనాభా దామాషా ప్రకారం ప్రాధాన్యత కల్పించలేదని మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బి.ఎన్ రమేష్ కుమార్ మాదిగ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం బషీర్బాగ్ దేశోద్ధారక భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి వారు మాట్లాడారు. రాష్ట్రంలో నూతనంగా కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రివర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన మాదిగలకు మంత్రివర్గంలో ఒకే స్థానాన్ని కల్పించడం గర్హనీయమన్నారు. తమకు రెండు మంత్రి పదవులు రావాలని ప్రభుత్వానికి గుర్తు చేశారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో కూడా తమకు అన్యాయం జరిగిందని ఆవేదన చెందారు .ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కు పలుమార్లు విజ్ఞప్తి, వినతి పత్రాలు అందజేసిన పెడచెవిన పెట్టాడని వెల్లడించారు. కనుకనే గడిచిన ఎన్నికల్లో మాదిగలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేశారని గుర్తు చేశారు. తమ కులానికి మంత్రివర్గంలో న్యాయం జరిగితేనే రాబోయే పార్లమెంటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదిగలు తిరిగి పట్టం కడతారని అన్నారు. లేకుంటే రాబోయే ఎన్నికల్లో మాదిగలు తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తారని రమేష్ కుమార్ మాదిగ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నాగభూషణం మాదిగ ,మాతంగి రమేష్ మాదిగ ,బొక్కల నరసింహ మాదిగ ,లాజర్ మాదిగ, శ్రీను మాదిగ ,సాయన్న మాదిగ, కుషాల్ మాదిగ, బాలమణి మాదిగ ,చిరంజీవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.



పెద్ద చర్లపల్లి ఆర్టీసి బస్ స్టాప్ వద్ద జిహెచ్ఎంసి వారి ఏర్పాటు చేసిన టాయ్ లెట్స్ నిరుపయోగంగా ఉన్నాయని వాటర్ సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు స్థానిక కార్పొరేటర్ శ్రీమతి శ్రీదేవి యాదవ్ దృాఎష్టికి తీసుకురావడం తో సోమవారం ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె జిహెచ్ఎంసి ఇంజనీరింగ్,వాటర్ వర్క్స్ యూజీడి ఏ ఈ లు స్వరూప,రోహిత్ ల ను సిబ్బందితో వెళ్లి పరిశీలించా ల ని ఆదేశించారు. బోర్ వేస్తేనే నీటి సౌకర్యానికి అవకాశం ఉంటుందని లేదంటే రోజు వారీగా ట్యాంకర్ల తో నీటిని ఏర్పాటు చేయాల్సి వస్తుందని అంచనా కి వచ్చారు.ఉన్నత ఆధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్య పరిష్కారానికి కృాఎషి చేస్తానని కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ అన్నారు..ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. కాప్రా, మేజర్ న్యూస్ :



సైనిక్ పూరి లోని పార్టీ కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని సోమవారం రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. కాప్రా, మేజర్ న్యూస్ :

### కొమ్ము గ్రేవ్ యార్డ్ ను పరిశీలించిన కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్



కాప్రా, మేజర్ న్యూస్ : చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ సోమవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కొమ్ము గ్రేవ్ యార్డ్ ను సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. ఎలక్ట్రికల్ లైట్స్ మరియు బోర్ పని చేయడం లేదని గుర్తించారు. బోర్ లో నీరు ఇంకిపోవడంతో నూతన బోర్ మంజూరు కి కృాఎషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఆధికారులు,సిబ్బంది, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## యూజిడి పైప్లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్ :కాప్రా డివిజన్ శంకు కాలనీ లో నూతనంగా 10 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన పైపు లైన్ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. .ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి,డివిజన్ ప్రెసిడెంట్ సుడుగు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్, కాలనీ ప్రెసిడెంట్ శివయ్య,డిఈ సతీష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాద్రి కాలనీల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తా : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ , మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ క్వాద్రి కాలనీ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ వార్డ్ కమిటీ సభ్యులు సయ్యద్ పాషా, డివిజన్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ అబ్బాస్, జమీర్ భాయ్, రషీద్, జబ్రిబాయి ఖయూ బాయ్ లు సోమవారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని క్యాంప్ కార్యాలయంలో కలిశారు . ప్రధానంగా కాలనీలో యుజిడి,సిసి రోడ్లు, సిసి కెమెరాలు వంటి సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని ఆయనను కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఎల్బీనగర్ నియోజకవర్గం లోని ప్రధాన సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని, కాలనీవాసులు కోరిన విధంగా సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ఆయన మాట ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన పాదయాత్రలో వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తానన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానించిన జాతీయ వడ్డెర్ల సంఘం ప్రతినిధులు



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర బీసి సంక్షేమ,రవాణా శాఖా మంత్రిగా పదివీ బాధ్యతలు చేపట్టిన పొన్నం ప్రభాకర్‌ను సోమవారం తన నివాసంలో జాతీయ వడ్డెర్ల సంఘం అధ్యక్షుల వేముల వెంకటేష్ సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. వడ్డెర్ల అభివృాఎద్ధికి నిధులు అధికంగా కెటాయించాలని విజ్ఞప్తి చేశారు.అన్ని రంగాల్లో వెనుకబడిన తమకు బడ్జెట్ కెటాయింపుల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.నామినెటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని ఆయన మంత్రిని కోరారు.ఈకార్యక్రమంలో కోశాధికారి బత్తుల లక్ష్మీకాంతయ్య,నాయకులు మధు,తిరుమలేష్,వెంకట్ తదితరలు పాల్లోన్నారు.

## బండారి ప్రకాష్ గౌడ్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ కి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి ప్రకాష్ గౌడ్ ఆరవ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారి ప్రకాష్ గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం బండారి ప్రకాష్ గౌడు చేసిన కృాఎషినీ కొనియాడారు. మాజీ సీఎల్పీ నేత స్వర్గీయ పిజేఆర్ అనుచరుడుగా ఎంతో పేరు తెచ్చుకొని ప్రజల హృాఎదయాలలో నిలిచిపోయాడని అన్నారు. ప్రజల కోసం అహర్నిశలు తపించేవాడని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇలాంటి నాయకులు కొంతమంది మాత్రమే ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సీనియర్ నాయకురాలు పుష్పారెడ్డి, నవీన్ గౌడ్, అబ్దుల్ బాకీ, రమేష్, దీపక్, మహేందర్, అనిల్, నజీర్ పాల్గొన్నారు.

# ప్రజ్ఞాన్ ది స్కూల్లో పద్యార్చన

ముషీరాబాద్ /మేజర్ న్యూస్ : ప్రజ్ఞాన్‌ది స్కూల్ లో తానా అమ్మ నాన్న గురువు పద్యార్చన ఘనంగా జరిగింది. ఉప్పల్ ప్రజ్ఞాన్ ది స్కూల్ విద్యార్థులు చిగురుమళ్ళ శ్రీనివాస్ రచించిన అమ్మ ,నాన్న, గురువు శతకాలలోని పద్యాలను కంఠస్థం చేసి 50 మంది సామూహిక గానం చేశారు. ప్రిన్సిపాల్ శ్రీమతి అరుణ్ సూర్య, కరస్పాండెంట్ శ్రీమతి శకుంతల,ప్రధానోపాధ్యాయులు శ్రీమతి నళిని పాల్గొన్నారు.నిర్వహణ బాధ్యతను సత్యనీలిమ చేపట్టగా ఎలిజబెత్,, ప్రమీల సువర్ణ, స్రవంతి, సెలస్టీనా,,సునీత,కుమారి సుమ,శోభన్ బాబు పాల్గొన్నారు. ఈమేరకు సత్యనీలిమ ఈ వివరాలను తెలిపారు.

# జిల్లా యువజనోత్సవాలు-2024

- 15 నుండి 29 సం.రాల మధ్య వయస్కులైన యువతి యువకులు మాత్రమే పోటీలలో పాల్గొనుటకు అర్హులు.
- యువతి యువకులు గ్రూప్ నందు సభ్యులు 10 మంది కంటే ఎక్కువ ఉండరాదు.
- డాన్స్ లో రికార్డ్ చేయబడిన కాసెట్స్ గాని పెన్ డ్రైవ్ లు గాని అనుమతించబడవు.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; సంచాలకులు, యువజన సర్వీసుల శాఖా మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన మరియు క్రీడా కార్యాలయం, సంగారెడ్డి వారు జిల్లా యువజనోత్సవాలు- 2024, కలెక్టరేట్ ఆడిటోరియం హాల్ నందు తేదీ:22.12.2023 నాడు ఉదయం 10.00 గం. ల నుండి సాయంత్రం 5.00 గం. ల వరకు నిర్వహించబడును. 15 నుండి 29 సం.రాల మధ్య వయస్కులైన యువతి యువకులు మాత్రమే పోటీలలో పాల్గొనుటకు అర్హులు. ఈ పోటీలలో మొదటి విజేతలుగా నిలిచిన కళాకారులను రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలకు పంపించబడును.జిల్లా యువజనోత్సవాలలో భాగంగా పోటీలు నిర్వహింపబడు అంశాలు :1. జానపద నృత్యం (గ్రూప్) (15 ని.లు) యువతి యువకులు గ్రూప్ నందు సభ్యులు 10 మంది కంటే ఎక్కువ ఉండరాదు. ఏక్ డాన్స్ లో రికార్డ్ చేయబడిన కాసెట్స్ గాని పెన్ డ్రైవ్ లు గాని అనుమతించబడవు. వారు లైవ్ గా ప్రదర్శించవలసి ఉండును.2. జానపద నృత్యం ( వ్యక్తిగత/సోలో) (7 ని.లు) సంప్రదాయానికి అనుగుణంగా ఉండాలి. దీనిలో క్యాసెట్స్, సీడీ, పెన్ డ్రైవ్ లు గాని అనుమతించబడవు. సోలో కోసం 5 మంది సభ్యులు మాత్రమే అనుమతించబడును.3. జానపద గీతము (గ్రూప్) (7 ని.లు) గ్రూప్ నందు 10 మంది కంటే ఎక్కువ ఉండరాదు. గ్రూప్ లో మొత్తం మగవారు కానీ ఆడవారు కానీ లేక కలిసిగానీ ఉండవచ్చును. సినిమా పాటలు అనుమతించబడవు.4. జానపద గీతం (వ్యక్తిగత/సోలో) (7 ని.లు) పోటీలలో పాల్గొనే వారు ఏ ప్రాంతీయ భాషలో అయిన భారతీయ పాటల నుండి తీసుకోవాలి. సోలో కోసం అందరూ కలిసి 5 మంది సభ్యులు ఉండవచ్చును.లైఫ్ స్కిల్ కాంపొనెంట్ 1). స్టోరీ రైటింగ్ -60 ని.లు 2). పోస్టర్ మేకింగ్ - 90ని.లు 3). ప్రకటన (దేక్లమషేన్ ) 3 ని.లు (ఆంగ్లం లేక హింది బాషలలో మాత్రమే 4). ఫోటోగ్రఫి, క్రింది వాటిలో ఎంపిక చేయాల్సిన ఒక అంశాన్ని ఫోటోగ్రఫీ సబ్జెక్టు గా పరిగణించవచ్చు. ఆ) ప్రగతిశీల్ భారత్ బి) ఆత్మ నిర్భర్ భారత్ సీ) యోగా/ క్రీడలు డి). ఫిట్ నెస్ కోసం శారీరక శ్రమ ఇ). ప్రకృతి దృశ్యం పై ప్రదర్శనలకు దేశభక్తికి మరియు సందేశాత్మకంగా ఉండే అంశాలను మాత్రమే ఎంపిక చేయాల్సిన ది గా కోరనైనది.యువ కృతి: యువకృతి యువకులకు దేశంలోని వివిద ప్రాంతాల హస్తకళను అర్థం చేసుకోవడానికి మరియు అభినందించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది. ఇది దేశవ్యాప్తంగా ఉన్న యువతతో నేరుగా ఇంటర్ పీస్ కోసం ఒక వేదికను కూడా అందిస్తుంది. ప్రతి కేటగిరీ అంటే హస్తకళలు, వస్త్రాలు మరియు వ్యవసాయ ఉత్పతులు కోసం గరిష్టంగా (2) అభ్యర్తులను అనుమతించబడును.కావున అర్హత, ఆసక్తి గల యువతి యువకులు పాల్గొనేవారు 15 నుండి 29 సంవత్సరాల ఉండి తప్పనిసరిగా సంగారెడ్డి జిల్లా నివాసి అయి ఉండాలి. రెసిడెన్సియల్ రుజువుగా ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీని / వయస్సు రుజువు కోసం ఎం.ఆర్.ఓ ల నుండి ఎస్.ఎస్.సి మేమో లేక వయస్సు దృవీకరణ పత్రాన్ని జతచేస్తు, 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటో లు తమ దరఖాస్తులను జిల్లా యువజన క్రీడా కార్యాలయము 2వ అంతస్తు కలెక్టరేట్ కాంప్లెక్స్, సంగారెడ్డి జిల్లా పని వేళల్లో ఈనెల 21 తేదీ లోపు దరఖాస్తు చేసుకోగలరు ఇతర వివరాల కోసం సంప్రదించగలరు. 9000491112/ 89192749602

# మంత్రి దామోదరకు సన్మానం



మునిపల్లి, మేజర్ న్యూస్ : కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా బందేనవాజ్ దర్గాను తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దర్శించుకుని వస్తుండగా మునిపల్లి మండలం లింగంపల్లి గ్రామంలో మంత్రికి కాంగ్రెస్ శ్రేణులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ ఎంపీపీలు రాజేశ్వర్ రావు, రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ అసద్ పటేల్, పెద్దగోపురం ఎంపీటీసీ పాండు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్, మాది కో ఆప్షన్ మెంబర్ రహీం తదితరులు ఉన్నారు.

# డిసెంబర్ 26 న అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణ

- టీఎస్ఆర్టిసి ప్రత్యేక బస్సుల ఏర్పాటు.
- డిపో మేనేజర్ పి.ఉపేందర్.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు శుభవార్త. ధనుర్మాస పౌర్ణమి సందర్భంగా డిసెంబర్ 26 న అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణ కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును నడపాలని టిఎస్ఆర్టిసి సంగారెడ్డి డిపో నుండి నడపాలని నిర్ణయించింది. సర్వీసు నంబర్ 92233 గల ఈ బస్సు.. డిసెంబర్ 24 న సాయంత్రం 06:00 గంటలకు సంగారెడ్డి న్యూ బస్టాండ్ నుండి అరుణాచలం బయలుదేరును.డిసెంబర్ 25న ఉదయం ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనం మరియు వెల్లూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం డిసెంబర్ 25 వ తేదీ రాత్రి 8 గంటలకు అరుణాచలం చేరుకుంటుంది.అరుణాచలేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత డిసెంబర్ 26వ వ తేదీ సాయంత్రం 5 గంటలకు బయలుదేరి డిసెంబర్ 27 తేదీ ఉదయం శ్రీ అలంపూర్ జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం సన్నదికి వెళ్తుంది. అక్కడ దర్శనానంతరం సంగారెడ్డి కు అదే రోజు సాయంత్రం 6గంటలకు చేరుకుంటుంది. అరుణాచల గిరి ప్రదర్శనను టూర్ ప్యాకేజీలాగా టీఎస్ఆర్టీసీ అందిస్తోంది. ఈ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి రూ.4100 గా సంస్థ నిర్ణయించింది. అన్ని సెస్ చార్జీలు, బోర్డర్ టాక్సు మరియు టోలు టాక్సులు కలుపుకొని నాలుగు దేవస్థానము లు కలుపుకొని టూర్ ప్యాకేజీ గా అందిస్తుంది. పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరి ప్రదక్షిణ కు భక్తుల రద్దీ దృష్ట్యా సంగారెడ్డి నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టీఎస్ఆర్టీసీ ఏర్పాటు చేసింది. ఈ సదుపాయాన్ని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులు వినియోగించుకోవాలి. ఈ టూర్ ప్యాకేజీని సంస్థ అధికారిక వెబ్ సైట్ tsrtconline.in లో సర్వీస్ నెంబర్ 92233 లోముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చు. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు మరియు చుట్టుపక్కల ప్రాంతాల వారు తమ దగ్గరలోని బస్టాండ్ తో పాటు సమీప టీఎస్ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లలోనూ బుక్ చేసుకోవచ్చు. ఈ టూర్ ప్యాకేజీకి ? ! 2 0 9959226267, 7382831381, 9398690602. 5 నంబర్లను సంప్రదించగలరు.' అని టీఎస్ఆర్టీసీ సంస్థ సంగారెడ్డి డిపో మేనేజర్ పి.ఉపేందర్ తెలిపారు.

# లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధమే

- నా పోలం అమ్మి డబ్బులిచ్చాను
- మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు
- దళితబంధు బాధితుడు భూమయ్య సవాల్



నాతో పాటు మరో ముగ్గురి దగ్గర నుంచి తీసుకున్న డబ్బులను అడిగినందుకు మాపై మీ వర్గీయులతో ఫోన్‌లు చేయించి చంపెస్తానంటూ బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. దళితబంధు పథకం కావాలంటే ఒక్కోక్కరి నుంచి రూ.3 లక్షలు చోప్పున రూ.12 లక్షలను మీ సోదరుడు రాహుల్ కిరణ్ ఇచ్చామన్నారు. ఈ విషయంలో నేను ఏ పరీక్షకైనా సిద్దంగా ఉన్నానని, నువ్వు ఎక్కడికి రమ్మంటే మేము వచ్చేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. నేను ఎవరో తెలియదని మాట్లాడుతున్నావు, నేను గత పదేండ్లుగా బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నా, పల్వంచ గ్రామానికి బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయానని, 2018 ఎన్నికల్లో నీ గెలుపు కోసం పాటుపడిన విషయాన్ని మరిచి పోవడం బాధకరమన్నారు. నా వద్ద నుంచి తీసుకున్న డబ్బులు ఇవ్వాలని అడిగినందుకు ఇదంతా చేస్తున్నావన్నారు. సమస్యను పక్కదారి పట్టించేందుకే రాజకీయ కొణంలో విమర్శలు చేస్తున్నావన్నారు. సొంత పార్టీ నాయకులపైనే కక్ష్యసాధింపులకు పాల్పడితే భవిష్యత్‌లో పార్టీ మనుగడ కష్టమన్నారు. అందోలు బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం రావాలంటే పార్టీ అధిష్టానం అలోచన చేయాలని, కేసీఆర్ చోరవ చూపాలని క్రాంతి కిరణ్‌ను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. అన్నదమ్ముల వ్యవహరంతోనే అందోలులో బీఆర్ఎస్ పార్టీ ఓడిందన్నారు.

# అంగన్వాడీలను ఎందుకు తనిఖి చేయడం లేదు

## పిల్లలకు కాలం చెల్లిన పౌష్టికాహారం వస్తే మీరేం చేస్తుండ్రు మండల సభలో ఐసిడిఎస్ సూపర్వైజర్‌ను నిలదీసిన సభ్యులు



మునిపల్లి, మేజర్ న్యూస్ : అంగన్వాడి సెంటర్లలో కాలం చెల్లిన పౌజిటివ్వారం ఉంటే వాటినే పిల్లలకు పెడతారా.. పిల్లలకు అనారోగ్యానికి పాలవుతే బాధ్యత ఎవరిది.. మీరు కేంద్రాలను ఎందుకు తనిఖీ చేయడం లేదు.. పనికి చేస్తే అంగన్వాడి టీచర్ల బండారం బయటపడతాది కదా.. అంటూ ఐసిడిఎస్ సూపర్వైజర్ శైలజను సభ్యులు నిలదీశారు. సోమవారం నాడు మండల కేంద్రమైన మునిపల్లి ఎంపీపీ సమావేశ మందిరంలో ఎంపీపీ శైలజ అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి లు సైక్లో ఉన్నప్పుడు సెంటర్లను తనిఖీ చేస్తే అందులో ఉన్న గుడ్లు పాలు తదితర ఫస్ట్ ఆహారం పాడైనట్టు గుర్తించామని సభ్యులు సభలో ప్రస్తావించారు.. అయితే పిల్లలకు రోగాలు రావా.. మీరు జీతాలు తీసుకోవడం లేదా అంటూ సూపర్ వైజర్ పై సర్పంచులు రమేష్, విశ్వనాథం, పిఎసిఎస్ చైర్మన్ దుర్గయ్య లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే రైతుబంధు విషయంలో రైతులకు ఇప్పటివరకు ఎకరాలోపే రైతుబంధు పడిందని.. ఇంకా ఎప్పుడు ఇస్తారంటూ సభ్యులు సభలో ప్రస్తావించగా.. ఇందుకు ఏవో స్పందిస్తూ రైతులకు రైతుబంధు ప్రభుత్వం వేస్తున్నట్లు సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో జడ్పిటిసి పైతర మీనాక్షి, ఎంపీడీవో హరి నందన్ రావు, వైస్ ఎంపీపీ బాబా పటేల్, ఆయా శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.